epaper.republichindustan.in

RNI REG.NO. TELTEL/2021/83468

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 5 సంచిక : 32

COMBO OFFER
Two Websites at Just ₹9900/-
• Responsive website
• CMS E-PAPER + MAIN WEBSITE
• AI AUTOMATIC CONTENT WRITER (NEWS + OTHERS CONTENT)
• EARN MONEY WITH GOOGLE ADSENSE
at Just ₹9900/-
8985614333
Powered by: WEB39.IN



## నేడు ఉత్తరప్రదేశ్‌లో ప్రధానమంత్రి మోది పర్యటన

- మహాకుంభ్ మేళా 2025 అభివృద్ధి పనులను పరిశీలించనున్న ప్రధానమంత్రి
- ప్రయాగ్‌రాజ్‌లో రూ.6670 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ఆయన ప్రారంభిస్తారు
- 'కుంభ్ సహాయక్' చాట్‌బాట్‌ను ప్రారంభించనున్న ప్రధానమంత్రి



రిపబ్లిక్ హిందుస్థాన్ , న్యూ ఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేడు ఉత్తరప్రదేశ్ ను సందర్శించనున్నారు. ఆయన ప్రయాగ్‌రాజ్‌కు వెళ్ళి, మధ్యాహ్నం సుమారు 12 గంటల 15 నిమిషాలకు సంగమ్ స్థలానికి చేరుకొని పూజ, దర్శనం కార్యక్రమాల్లో పాలుపంచుకొంటారు. మధ్యాహ్నం దాదాపు 12 గంటల 40 నిమిషాలకు అక్షయ వట వృక్షానికి పూజచేసి, ఆ తరువాత హనుమాన్ మందిర్, సరస్వతీ కూప్‌లో దర్శనం, పూజాది కార్యక్రమాల్లో పాల్గొంటారు. మధ్యాహ్నం ఇంచుమించు ఒంటిగంటన్నరకు ఆయన మహాకుంభ్ ప్రదర్శన స్థలాన్ని చేరుకొని, ఆ ప్రదేశమంతా కలియతిరుగుతారు. ఈ కార్యక్రమం పూర్తయిన తరువాత, మధ్యాహ్నం సుమారు 2 గంటలకు రూ.6670 కోట్లకు పైగా విలువైన అనేక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రయాగ్‌రాజ్‌లో ప్రారంభిస్తారు.

## నాలుగు రోజుల పాటు ధరణి సేవలు బంద్

**డేటాబేస్ వర్షన్ అప్డేడ్ చేయనున్న నేపథ్యంలో ధరణి సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటన**

రిపబ్లిక్ హిందుస్థాన్, హైదరాబాద్ : రాష్ట్రవ్యాప్తంగా నాలుగు రోజుల పాటు ధరణి పోర్టల్ సేవలు బంద్ కానున్నాయి. డేటాబేస్ వర్షన్ అప్డేడ్ చేయనున్న నేపథ్యంలో ధరణి సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి అప్డేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. ఈ నెల 16వ తేదీ సోమవారం ఉదయానికి ఈ అప్డేడేషన్ ప్రక్రియ ముగియనుంది. కాబట్టి ఈ మధ్యకాలంలో ధరణి సేవలు అందుబాటులో ఉండవని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. నిజానికి గత మూడు రోజుల నుంచే ధరణి సేవల్లో తీవ్ర అంతరాయం ఏర్పడింది. బుధవారం నుంచి ధరణి ఓటీపీలు కూడా రావడం లేదని మీ సేవా నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. అంతకంటే ముందు రెండు రోజులు ధరణి పోర్టల్ ద్వారా కేవలం సేల్ డీడ్ మాత్రమే అయ్యాయని చెబుతున్నారు. టీఎం 33, గిఫ్ట్ డీడ్స్ వంటి మాడ్యుల్స్ పనిచేయలేదని అంటున్నారు.

## మంత్రివర్గ విస్తరణ.. భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు



రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ : తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టిందని.. అందుకే ప్రచారంలో వెనుకబడ్డమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. కేసీఆర్ పాలన కంటే మెరుగైన

లో



## ప్రధానమంత్రితో మహారాష్ట్ర ముఖ్యమంత్రి సమావేశం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ గురువారం రోజు సమావేశయ్యారు. ప్రధానమంత్రి కార్యాలయం హ్యాండిల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఇలా తెలిపింది.

## విశాఖలో వ్యూహాత్మక పెట్టుబడులకు గూగుల్ ఒప్పందం

- సిఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ సమక్షంలో ఎంఓయు
- ఉమ్మడి ఎపిలో మాదిరిగా పెద్దఎత్తున ఐటి అభివృద్ధి: గూగుల్ ప్రకటన



అమరావతి: రాష్ట్రంలో పటిష్టమైన సాంకేతిక పర్యావరణ వ్యవస్థను ఏర్పాటుచేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా గూగుల్ గ్లోబల్ సంస్థ ఆంధ్రప్రదేశ్ లో వ్యూహాత్మక పెట్టుబడులు పెట్టేందుకు ఎపి ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు అమరావతిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, రాష్ట్ర ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో గూగుల్, ఎపి ప్రభుత్వ ఉన్నతాధికారులు ఎంఓయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ద్వారా భారతదేశ ఐటి రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఎంఓయు సందర్భంగా అమరావతి విచ్చేసిన గూగుల్ ప్రతినిధి బృందానికి గూగుల్ గ్లోబల్ నెట్‌వర్కింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (GGNI) వైస్ ప్రెసిడెంట్ శ్రీ బికాష్ కోలే నాయకత్వం వహించగా, రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్, ఇండస్ట్రీస్ అండ్ ఇన్వెస్టిమెంట్స్ కార్యదర్శి యువరాజ్ ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ... రాష్ట్రంలో గూగుల్ ప్రతిపాదిత పెట్టుబడులను స్వాగతించారు. ఈ

3 లో

## సీఎం రేవంత్ ఆ కేసులు వాపస్ తీసుకోవాలి



నందినగర్: లగచర్ల విషయంలో రేవంత్ రెడ్డి తన కిరీటం పడిపోయినట్లు వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శించారు. బేషజానికి పోకుండా లగచర్ల కేసులు ఎత్తేసి.. రైతులను విడుదల చేయాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ఇవాళ( గురువారం) నందినగర్‌లోని తన నివాసంలో మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ఈగోకు పోవటంతో.. గిరిజన రైతుల ప్రాణాలకు మీదకొచ్చిందని అన్నారు.

జైల్లో ఉన్న హీర్యానాయక్‌కు గుండెపోటు

2 లో




**జల్ జీవన్ మిషన్ మహిళా సాధికారతను, ప్రత్యేకించి మన గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సాధికారతను పెంపొందిస్తోంది: ప్రధానమంత్రి**

రిపబ్లిక్ హిందుస్థాన్ , న్యూ ఢిల్లీ : అల్లామహిళా సాధికారతను, ప్రత్యేకించి మన గ్రామీణ ప్రాంతాల్లో మహిళల సాధికారతను జల్ జీవన్ మిషన్ పెంపొందింపచేస్తోందని ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు స్పష్టంచేశారు. స్వచ్ఛమైన నీరు మహిళలకు వారి ఇంటి ముంగిటే లభిస్తుండడంతో, వారు ఇక నైపుణ్యాభివృద్ధిపైన, స్వయంసమృద్ధిపైన దృష్టిని కేంద్రీకరించగలుగుతారని ఆయన అన్నారు.

సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఒక దృశ్యప్రధాన సందేశాన్ని ప్రధాని పొందుపరుస్తూ, ఇలా పేర్కొన్నారు:"జల్ జీవన్ మిషన్ మహిళా సాధికారతను, ప్రత్యేకించి మన గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సాధికారతను మరింత మేలైన దృష్టికోణంతో ముందుకు తీసుకుపోతోంది.

స్వచ్ఛమైన నీరు మహిళలకు వారి ఇంటి వద్దే అందుబాటులోకి రావడంతో, వారు ఇక నైపుణ్యాభివృద్ధిపైన, స్వయంసమృద్ధిపైన తమ దృష్టిని కేంద్రీకరించగలుగుతారు".

## ప్రపంచ చెస్ ఛాంపియన్ గా నిలిచిన అతి పిన్న వయస్కుడు గుకేష్ డీ ని అభినందించిన ప్రధానమంత్రి



అతి పిన్న వయసులో ప్రపంచ చెస్ ఛాంపియన్ గా నిలిచిన గుకేష్ డీ ని నేడు ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ అభినందించారు. ఈ గెలుపు అసాధారణమైన చారిత్రక విజయమని పేర్కొన్నారు. అంతర్జాతీయ చదరంగ సమాఖ్య 'ఎక్స్' వేదికపై చేసిన పోస్టుకు స్పందిస్తూ:

"ఇది అపూర్వమైన చారిత్రక విజయం!

అసాధారణ విజయాన్ని సొంతం చేసుకున్నా గుకేష్ డీ కి అభినందనలు. తిరుగులేని సత్తా, మొక్కవోని కృషి, పట్టుదల వల్ల ఈ గెలుపు సాధ్యమయ్యింది.

ఈ విజయం చదరంగ చరిత్ర పుటల్లో అతనికి శాశ్వత స్థానం కల్పించడమే కాక, కలలు కనేందుకు, వాటిని నెరవేర్చుకునేందుకు కృషి చేయాలని లక్షలాది మందికి స్ఫూర్తిని కలిగిస్తోంది.

భవిష్యత్తు పోటీలకు నా శుభాకాంక్షలు... @DGukesh" అని ప్రధానమంత్రి పేర్కొన్నారు.

## గ్రూప్ -II పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS(144 సెక్షన్) అమలు: జిల్లా ఎస్పీ



ఆదిలాబాద్ జిల్లా నందు డిసెంబర్ 15 మరియు 16 తేదీలలో జరిగే TGPSC గ్రూప్-II పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

డిసెంబర్ 15 మరియు 16 తేదీలలో జిల్లా వ్యాప్తంగా గ్రూప్- II పరీక్షలు నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాల వద్ద డిసెంబర్ 15 ఉదయం 6:00 గంటల నుంచి డిసెంబర్ 16 సాయంత్రం 6:00 వరకు అంక్షాలు అమలులో ఉంటాయని, పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని, ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు.

మొదటి పేజీ తరువాయి భాగం

మహాకుంభ్ 2025ను దృష్టిలో పెట్టుకొని పూర్తి చేసిన వివిధ ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించనున్నారు. వీటిలో 10 కొత్త రోడ్ ఓవర్ బ్రిడ్జ్లు (ఆర్ఓబీస్) లేదా ఫ్లైఓవర్లు, శాశ్వత స్నాన ఘట్టాలు, నదీముఖానికి చేర్చే రహదారులు, తదితర ప్రాజెక్టులు భాగంగా ఉన్నాయి. ప్రయాగ్‌రాజ్‌కు చేరుకోవడానికి ఎలాంటి ఇబ్బంది ఎదురవకూడదనే ఉద్దేశంతో అక్కడ మౌలిక సదుపాయాలను పెంచడానికి ఉద్దేశించిన వివిధ రహదారి ప్రాజెక్టులివి.

'స్వచ్ఛ గంగ', 'నిర్మల గంగ' భావనకు కట్టుబడ్డ ప్రధానమంత్రి, ఆ దృక్పథంలో భాగంగా గంగానదికి దారితీస్తున్న చిన్న కాలవలను వేరే చోట్లకు మళ్ళించేందుకు, ఆ కాలవల నీటిని శుద్ధి చేసేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టుల్ని కూడా ప్రారంభించనున్నారు. దీనితో, ఇక కలుషిత జలాన్ని నదిలోకి పంపించడానికి ఆస్కారమంటూ ఉండదు. తాగునీటికి, విద్యుత్తుకు సంబంధించిన వివిధ మౌలిక సదుపాయాల కల్పన ప్రాజెక్టులను కూడా ప్రధాని ప్రారంభిస్తారు.

భరద్వాజ్ ఆశ్రమ్ కారిడార్, శృంగ్‌వేర్పూర్ ధామ్ కారిడార్‌లతోపాటు ఇతర ప్రధాన దేవాలయ కారిడార్లను ప్రధాని ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టులు భక్తులకు మెరుగైన సంధాన సదుపాయాన్ని సమకూర్చడంతోపాటు ఆధ్యాత్మిక ప్రధాన పర్యటనకు ఊతాన్ని ఇస్తాయి.

కుంభ్ సహాయక్ (Kumbh Sah'AI'yak) అనే చాట్‌బాట్ ను కూడా ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. ఇది మహాకుంభ్ మేళా 2025కు సంబంధించి భక్తులకు మార్గదర్శనం చేయడంతో పాటు కార్యక్రమాలకు సంబంధించిన తాజా సమాచారాన్ని అందిస్తుంటుంది.

మొదటి పేజీ తరువాయి భాగం

## విశాఖలో వ్యూహాత్మక పెట్టుబడులకు గూగుల్ ఒప్పందం

ఒప్పందం ద్వారా రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు పటిష్టమైన ఎకోసిస్టమ్ ఏర్పాటవుతుందని తెలిపారు. మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... తన యుఎస్ఎ పర్యటనలో గూగుల్ ఉన్నతస్థాయి ప్రతినిధులతో జరిగిన చర్చలు ఫలవంతం కావడంపై ఆనందం వ్యక్తంచేశారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక పెట్టుబడిదారుల్లో నమ్మకం పెరిగిందని అన్నారు. కొత్తప్రభుత్వం ఏర్పాటైన కొద్దినెలలకే ఆర్సెలర్స్ మిట్టల్/నిప్పన్ స్టీల్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా గ్రూప్, భారత్ ఫోర్జ్ తో సహా పలు భారీపరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. గూగుల్ గ్లోబల్ నెట్‌వర్కింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (GGNI) వైస్ ప్రెసిడెంట్ శ్రీ బికాష్ కోలే నేతృత్వంలోని ప్రతినిధి బృందం విశాఖపట్నం కోసం ప్రతిపాదించిన వ్యూహాత్మక పెట్టుబడుల ప్రణాళికలను ముఖ్యమంత్రికి వివరించింది. ఈనెల 5న గూగుల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య వివిధ ఎఐ ఇనిషియేటివ్‌లలో సహకరించడానికి ఎంఓయూపై సంతకం చేశామని, మలివిడతగా తమ బృందం భారతదేశంలో గూగుల్ కార్యకలాపాలు, దాని భవిష్యత్తు ప్రణాళికలపై ఒప్పందానికి ఎపికి వచ్చినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ తమకు కీలక భాగస్వామ్య రాష్ట్రమని బికాష్ కోలే అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో పెద్దఎత్తున ఐటి పెట్టుబడుల ఆకర్షించడం ద్వారా గణనీయమైన ఆర్థిక, సామాజికాభివృద్ధి సాధించారని, అదేవిధంగా ఇప్పుడు ఎపిలో ఐటి పరిశ్రమ అభివృద్ధి సాధించగలదన్న నమ్మకాన్ని వ్యక్తంచేశారు.

మొదటి పేజీ తరువాయి భాగం

వస్తే.. కుటుంబ సభ్యులకు తెలియనీయకుండా ఉంచటం దారుణమని అన్నారు. గుండెపోటు వచ్చిన వ్యక్తిని అంబులెన్స్‌లో తీసుకురాకుండా.. బేడీలు వేసి ఆస్పత్రికి తీసుకురావటం అమానవీయమని చెప్పారు. తీవ్రవాదులకు మాత్రమే బేడీలు వేయాలన్న నిబంధన ఉందని.. రైతులకు కాదని ఆవేదన వ్యక్తం చేశారు. బేడీల అంశాన్ని గవర్నర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు.

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జోక్యం చేసుకుని .. కేసులు వాపస్ తీసుకునేలా రేవంత్‌రెడ్డిను మందలించాలని అన్నారు. లగచర్ల రైతులు జైల్లో మగ్గుంతుంటే.. రేవంత్ జైపూర్ విందులు, వినోదాల్లో మునుగుతున్నారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ప్రెస్టేజ్‌కి పోయి పట్నం నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేయించారని మండిపడ్డారు. అదానీ, అల్లుడు కోసం పేదల భూములను రేవంత్ రెడ్డి గుంజుకుంటున్నారని ఆరోపించారు.

రేవంత్ రెడ్డి అనే అహంకారితో గిరిజన, దళిత రైతులు నెల రోజుల నుంచి జైల్లో మగ్గుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.హీర్యానాయక్ , రాఘవేంద్ర, బసప్పకు అనే రైతుల ఆరోగ్యం క్షీణిస్తోందన్నారు. తనమీద దాడి జరగలేదని స్థానిక కలెక్టర్ హుందాగా వ్యవహరించారని చెప్పారు. రైతుల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని స్వయంగా కలెక్టర్ దాడి జరగలేదని చెబుతున్నారని అన్నారు. లగచర్ల రైతులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం మానవీయకోణంలో నిర్ణయం తీసుకోవాలని కేటీఆర్ తెలిపారు.

### కలెక్టర్‌పై దాడి ఎలా జరిగిందంటే..

కాగా.. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల, పోలేపల్లిలో ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటుపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌పై గ్రామస్తులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనకు సంబంధించి బీఆర్ఎస్ నేతలతోపాటు పలువురిపై పోలీసులు ఇప్పటికే కేసులు నమోదు చేశారు. జిల్లా కలెక్టర్‌పై దాడికి దిగేలా ప్రజలను రెచ్చగొట్టిన వ్యక్తిని పోలీసులు గుర్తించారు. నిందితుడు పట్నం నరేందర్ రెడ్డి ప్రధాన అనుచరుడు సురేశ్ అని పోలీసులు స్పష్టం చేశారు. ఈ దాడి జరిగే సమయానికి ముందు పట్నం నరేందర్ రెడ్డితో పదుల సంఖ్యలో పోన్ కాల్ చేసి సురేశ్ మాట్లాడినట్లు పోలీసులు తెలిపారు. ఇక పట్నం నరేందర్ రెడ్డి సైతం.. ఓ వైపు సురేశ్‌తో మాట్లాడుతూనే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌తో ఫోన్లో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఈ అంశాన్ని వెలుగులోకి తీసుకు వచ్చేందుకు డీజీపీ ఇప్పటికే సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. పట్నం నరేందర్ రెడ్డికి ప్రధాన అనుచరుడుగా ఉన్న సురేశ్‌పై ఇప్పటికే అత్యాచారం కేసుతో సహా వివిధ కేసులు సైతం నమోదయ్యాయి. అయితే గతంలో సురేష్‌పై నమోదు అయిన కేసులను తొలగించేందుకు పట్నం నరేందర్ రెడ్డి కీలకంగా వ్యవహరించినట్లు పోలీసుల విచారణలో బహిర్గతమైంది.

### పట్నం మహేందర్ రెడ్డికి రిమాండ్

కొడంగల్ నియోజకవర్గం లగచర్ల గ్రామం ఘర్షణల వ్యవహారంలో మాజీ ఎమ్మెల్యే పట్నం మహేందర్ రెడ్డికి 14 రోజుల రిమాండ్ విధించింది కోర్టు. అయితే, ఈ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. పోలీసుల రిమాండ్ రిపోర్ట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేరును కూడా ప్రస్తావించారు. ప్రభుత్వాన్ని అస్థిరపరిచే కుట్రలో కేటీఆర్‌తో పాటు.. మరికొందరి ఆదేశాలు కూడా ఉన్నట్లు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు పోలీసులు. రైతులను ఉద్దేశపూర్వకంగా రెచ్చగొట్టారని రిమాండ్ రిపోర్ట్‌లో స్పష్టం చేశారు. నరేందర్ రెడ్డి తన అనుచరుడు భోగమోని సురేష్ ద్వారా ప్రజలను ప్రభావితం చేశారని పేర్కొన్నారు. అంతేకాదు.. కొందరికి డబ్బులు ఇచ్చి మరీ దాడికి ఉసిగొల్పారన్నారు. అధికారులను చంపినా పర్వాలేదని.. రైతులకు పట్నం నరేందర్‌రెడ్డి చెప్పారని పోలీసుల రిమాండ్ రిపోర్ట్‌లో తెలిపారు. దాడికి పాల్పడిన కొందరిని అదుపులోకి తీసుకుని విచరించామని పోలీసులు అన్నారు. నిందితుడు విశాల్‌తో పాటు గ్రామంలో కొంతమంది సాక్షుల విచారణలో ప్రధాన కుట్రదారుడిగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిగా తేలిందని చెప్పారు..

## సంక్షేమ గృహాలు, పాఠశాలలలో డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమ లాంచింగ్ ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్

- డిసెంబర్ 14 న మంత్రి సీతక్క తో డైట్ చార్జీ పెంపు పండుగ వాతావరణం లో లాంచింగ్.
- లాంచింగ్ కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులను ఆహ్వానించాలి:
- జిల్లాలో పకడ్బందీ ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
  — జిల్లా పాలనాధికారి రాజర్షి షా




**రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ డిసెంబర్ 12 :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 40 శాతం డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు కార్యక్రమాన్ని ఈ నెల 14, శనివారం జిల్లాలోని సంబంధిత విద్య సంస్థలలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు.

గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి గూగుల్ మీట్ ద్వారా సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశం లో మాట్లాడుతూ ఈ నెల డిసెంబర్ 14 న జిల్లాలో ఉన్న



అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలు ,సంక్షేమ హాస్టల్స్ , మోడల్స్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలలు, కేజీవీబీ లలో డైట్ చార్జీలు పెంపు లాంచ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిల్లల తల్లిదండ్రులను మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఆహ్వానించాలని, సంక్షేమ వసతి గృహాలు,పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేస్తారని, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులకు ముందస్తు ఆహ్వానాలు పంపాలని, విద్యాసంస్థ ఆవరణలో శానిటేషన్ చేయాలని, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, నాణ్యమైన ఆహార పదార్థాలతో రుచికరమైన భోజనం సిద్ధం చేయాలని సూచించారు.

ఈనెల 14 న ప్రారంభోత్సవం రోజున ఉదయం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు వీఐపీలచే పాఠశాలల తనిఖీ, మధ్యాహ్నం 12.00 నుండి 12.30 గంటల వరకు విద్యార్థులతో ఇష్టగోష్టి, సాంస్కృతిక కార్యక్రమాలు, మధ్యాహ్నం 12.30 గంటల నుండి 1.00 గంట వరకు కామన్ డైట్ బ్యానర్ ఆవిష్కరణ, హ్యాండ్ బుక్ విడుదల, ముఖ్య అతిథి ప్రసంగం, మధ్యాహ్నం 1.00 గంటల నుండి విద్యార్థులు, ముఖ్య అతిథులతో, వారి తల్లిదండ్రుల తో కలిసి భోజనం ఉంటుందని ఆయన తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమం రోజున వసతి గృహాల విద్యార్థులకు ఆదివారం మెనూ ను శనివారం చికెన్ కర్రీ , భగారా రైస్, మిల్ మేకర్ కుర్మా సాంబార్ అందించాలని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజాలింగు, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ సునీత, సంబంధిత విద్యా సంస్థల ప్రిన్సిపల్స్, వార్డెన్లు, ఎంపిఓలు, ఎంఈఓలు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ భూమిని దర్జాగా కబ్జా..!

**రిపబ్లిక్ హిందుస్థాన్ , జానపాడు ప్రతినిధి :** పిడుగురాళ్ల పట్టణం జానపాడు గ్రామంలో ఆక్స్ఫర్డ్ స్కూల్ ఏరియా నందు అశోక గార్డెన్ లో హనుమన్ టవర్, మరియు సూర్యా టవర్, ముందు ఉన్న గ్రామ పంచాయతీ సంబంధించిన స్థలాన్ని జెసిబి, ట్రాక్టర్, రోటవేటర్, తో క్లీన్ చేయించిన కబ్జాదార్లు. ప్రభుత్వ భూముల ఆక్రమణల దందా కొద్ది ఎక్కడ ఖాళీ జాగా కనిపిస్తే అక్కడ అక్రమార్కులు వాలిపోతున్నారు.










పిడుగురాళ్ల రూరల్ జానపాడు గ్రామం లో ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు తెలుస్తోంది ఎక్కడ ఖాళీ జాగా కనిపిస్తే అక్కడ అక్రమార్కులు వాలిపోతున్నారు. ఫిర్యాదులు వస్తేనే గానీ అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడంతో రూ.కోట్ల విలువైన స్థలాలు పరాధీనమైపోతున్నాయి. ఈ క్రమంలో పిడుగురాళ్ల మండలం జానపాడు గ్రామ పరిధిలో ఉన్న 16వ వార్డు అశోక గార్డెన్ నందు ప్రభుత్వ భూమి నీ శుభ్రం చేయించి ఆక్రమించినట్లు తెలుస్తుంది ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### ఆలస్యంగా వెలుగులోకి..!

ఈ వ్యవహారంపై ఇప్పటికైన జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### కబ్జా నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలి

ప్రభుత్వ భూమి అక్రమాలకు గురైందని రెవెన్యూ అధికారుల కొలతలు వెలుగులోకి వచ్చింది. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పంచాయతీ హెచ్చరిక బోర్డు ఉన్నప్పటికీ దాన్ని నిబంధనలు పక్కనపెట్టి వేశారు కబ్జారాయుళ్లకు కొందరు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలో ఉన్న భూమిని పరిరక్షించి హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## జర్నలిస్ట్ రక్షణ చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని టీఎస్జేయు డిమాండ్

- సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన టీఎస్ జేయు బృందం
- చిన్న పత్రికల ఎంపానెల్మెంట్ వెంటనే చెపట్టాలి
- జర్నలిస్ట్ పెన్షన్ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి



హైదరాబాద్, డిసెంబర్ 12( ) ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న పాత్రికేయుల కోసం మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలలో అమలు చేస్తున్నట్లుగా జర్నలిస్టు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని టీఎస్జేయు రాష్ట్ర కమిటీ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసింది. అలాగే 10 లక్షల రూపాయల ఉచిత జీవిత బీమా సదుపాయం కల్పించాలని టీఎస్ జేయు నాయకత్వం మంత్రిని కోరింది. అక్రిడేషన్ల కమిటీలు పునరుద్ధరణ చేసి జర్నలిస్ట్ లందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలనికోరారు. అక్రిడేషన్లతో సంబంధం లేకుండా జర్నలిస్ట్ సంక్షేమ పథకాలను జర్నలిస్టుల అందరికీ అందేలా చూడాలని కమిటీ కోరింది. రాబోయే అక్రిడేషన్ కమిటీలలో అన్ని జర్నలిస్టు సంఘాలకు భాగస్వామ్యం ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు.

**ప్రధాన డిమాండ్లు:** 1. చిన్న పత్రికలను తక్షణమే ఎమ్పానెల్‌మెంట్‌లో చేయాలి

2.సంక్షేమ పథకాలలో యూనియన్ల జోక్యం లేకుండా చూడాలి జర్నలిస్టుల సంక్షేమ పథకాలు నేరుగా అమలు చేయాలని, యూనియన్ల జోక్యం లేకుండా వ్యవస్థను మెరుగుపరచాలి.

3.మీడియా రంగానికి ప్రత్యేక పాలసీ రూపొందించి, జర్నలిస్టుల భద్రత, పత్రికా స్వేచ్ఛకు పూర్తి రక్షణ కల్పించాలి.

4. మీడియా ఉద్యోగుల సంక్షేమం జర్నలిస్టుల ఆరోగ్యం, భద్రతకు సంబంధించిన బీమా, పెన్షన్, మరియు ఇతర ఆర్థిక సహాయ కార్యక్రమాలను విస్తరించాలని కోరారు .

మంత్రిని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పురుషోత్తం నారగౌని, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ తోకల,మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాజ్ పటేల్, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీలు క్రాంతి కుమార్ అశోక్ తదితరులు ఉన్నారు.

## ఈనెల 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

- రాజీ మార్గమే రాజమార్గం.
  కక్షిదారులకు సువర్ణ అవకాశం.
  జిల్లా ఎస్పీ గౌష్ ఆలం
- లోక్ అదాలత్ సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్ నందు ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు.
- న్యాయవ్యవస్థ సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి




**రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ :** ఈనెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్క కక్షిధారు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ దేశవ్యాప్తంగా ఈనెల 14న అన్ని కోర్టు ప్రాంగణాల నందు జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు ప్రజలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా కోర్టుల నందు సంవత్సరాలపాటుగా పరిష్కరించబడని కేసులు రాజీ పడడం వల్ల తక్షణం పరిష్కరించబడి సమయం, డబ్బులు, వృధా కాకుండా ఉంటాయన్నారు. ముఖ్యంగా లోక్ అదాలత్ ద్వారా చట్టరీత్యా రాజీ కీ అర్హమైన క్రిమినల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి తగాదా సంబంధించిన కేసులు, కుటుంబ సమస్యల కేసులు, భార్యాభర్తల తగదా కేసులు, బ్యాంకు కేసులు, ఇన్సూరెన్స్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు ప్రమాదాల సంబంధించిన కేసులు, వైవాహిక వివాద కేసులు, చిట్ ఫండ్స్ కేసులు అన్ని రకాల కేసులను ఈ జాతీయ లోక్ అదాలత్ నందు ఇరు వర్గాల కక్షి దారులు సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు.

చిన్నచిన్న కేసులతో కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృధా చేసుకోకుండా న్యాయవ్యవస్థ అందించిన ఈ సువర్ణ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి పోలీస్ స్టేషన్ నందు లోక్ అదాలత్ సందర్భంగా ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేసి, లోక్ అదాలత్ లో రాజీ కావలసిన కక్షిదారులు రాజమార్గంలో పోలీస్ స్టేషన్ సిబ్బందిని సంప్రదించవచ్చని తెలియజేశారు. కోర్టు విధులను నిర్వర్తించే సిబ్బంది రాజీ కావలసిన ఇరు వర్గాల వారికి సమాచారం అందించి న్యాయమూర్తి వద్దకు తీసుకువెళ్తారని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయాన్ని పొంది ఉపశమనం పొందవచ్చు అని తెలిపారు.

మొదటి పేజి తరువాయి భాగం

పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.




## ఆదివాసీలు విద్యపై మొదటి ప్రాధాన్యతను కలిగి ఉండాలి - జిల్లా ఎస్పీ

- ప్రతి ఒక్కరూ గంజాయి నిర్మూలనపై జిల్లా పోలీసులకు సహకరించాలి.
- నార్నూర్ మండలం ఖైర్ దట్వా గ్రామం నందు ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమం.పోలీసులు మీకోసం లో భాగంగా వెయ్యి దుప్పట్లను ఉచితంగా పంపిణీ, పాల్గొన్న ఎనిమిది గ్రామాల ఆదివాసి గిరిజన ప్రజలు.....
- సహకరించిన అగ్రవాల్ సమాజ్ ట్రస్ట్ కు ధన్యవాదాలు తెలియజేసిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం



**రిపబ్లిక్ హిందుస్థాన్ , ఆదిలాబాద్ జిల్లా డిసెంబర్ 12 :** మారుమూల ఆదివాసి గిరిజన గ్రామ ప్రజలకు పోలీసులకు మధ్య సత్సంబంధాలు మెరుగుపరచాలని ఈరోజు నార్నూరు మండలం కరత్వాడ గ్రామం నందు ఏర్పాటుచేసిన ఉచిత దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గౌష్



ఆలం ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొదటగా జిల్లా ఎస్పీ, ఉట్నూర్ సబ్ కలెక్టర్, అసిస్టెంట్ కలెక్టర్ లకు ఆదివాసీలు డప్పు వైద్యుల నడుమ, సాంప్రదాయాలతో స్వాగతం పలికి కొమురం భీమ్ విగ్రహం వద్ద నివాళులర్పించడం జరిగింది. అదేవిధంగా వాలీబాల్ క్రీడను జిల్లా ఎస్పీ అధికారుల సమక్షంతో ప్రారంభించడం జరిగింది. తదుపరి దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదివాసి ప్రజలు చదువుపై ప్రాధాన్యత కేటాయించి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలను సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువత ముఖ్యంగా మాదకద్రవ్యాల వ్యసనాల బారిన పడకుండా చదువుపై దృష్టి సారించి తమ కుటుంబాల అభివృద్ధికి పాటుపడాలని ఆకాంక్షించారు. రైతులు దళారుల మాయమాటలు నమ్మి మోసపోకుండా గంజాయి పండించడం, సేవించడం, అమ్మడం లాంటి వాటికి దూరంగా ఉండాలని కోరుకున్నారు. యువత వ్యసనాల బారినబడి తమ భవిష్యత్తును కోల్పోకుండా వాటికి దూరంగా ఉండాలని తెలియజేశారు. ప్రజలు పంట పొలాలలో అక్రమంగా కరెంటు తీగలను ఏర్పాటు చేయడం వలన ప్రాణ నష్టం సంభవిస్తుందని వాటిని ఏర్పాటు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. దుప్పట్లో పంపిణి కార్యక్రమంలో దాదాపు 8 గ్రామాల ప్రజలు పాల్గొని వెయ్యి దుప్పట్లను తీసుకోవడం జరిగిందని తెలిపారు. దుపట్ల కొనుగోలులో సహకరించిన అగర్వాల్ సమాజ్ ట్రస్ట్ హైదరాబాద్ వారికి ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు. ఆదివాసిలు అన్ని రకాలుగా అభివృద్ధి చెంది ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకుంటూ గిరిజనులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ డిఎస్పి పసిబిల్లా ప్రస్తుతం సైబర్ క్రైమ్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్, అసిస్టెంట్ కలెక్టర్ అభిజ్ఞన్, డీఎస్పీలు సిహెచ్ నాగేందర్, హసీబుల్లా, జిల్లా సార్ మేడి మేష్రం దుర్గు పటేల్, సిఐలు రహీం పాషా, మొగిలి, ఇంద్రవెల్లి ఎస్ఐ సునీల్, ఆదివాసి నాయకులు, ప్రజలు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ చైర్మన్ గిరిపై.. పట్టణ నేతల గురి!

- కాంగ్రెస్, బీజేపీల్లో కుప్పలుతెప్పలుగా ఆశావహులు
- 'రాష్ట్ర నాయకుల' ఆశీస్సుల కోసం తీవ్ర ప్రయత్నాలు
- జిల్లా లీడర్లను పట్టించుకోని 'మున్సిపల్' నాయకులు
- 'గులాబీ'లో జోష్ కరువు

— ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9640466464



— ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్, 9640466464

మరో రెండు నెలల్లో ఆదిలాబాద్ మున్సిపల్ పాలకవర్గం గడువు ముగియనుంది. ప్రస్తుతం కులగణన కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే జరుగుతున్నందున.. బీసీ రిజర్వేషన్ల ఖరారు తర్వాత స్థానిక సంస్థలతో కలిపి మున్సిపల్ ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన పట్టణ నేతలు 'చైర్మన్ గిరి'పై గురి పెట్టారు. తమకు తెలిసిన రాష్ట్ర, జాతీయ నేతల ద్వారా 'లాబీయింగ్' చేస్తున్నారు. రిజర్వేషన్ అనుకూలిస్తే ఆ పీఠం తమకు దక్కేలా సహకరించాలని కోరుతున్నారు. అయితే ఈ రెండు జాతీయ పార్టీల్లో ఆశావహులు భారీ సంఖ్యలోనే ఉండగా... బీఆర్ఎస్ నేతల్లో మాత్రం నిరాశ నిస్పృహలు కనిపిస్తున్నాయి. అయితే పతి.. లేకుంటే సతి.. కులగణన, బీసీ రిజర్వేషన్ల ఖరారు తర్వాత మున్సిపాలిటీలో వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు కానున్నాయి. అయితే ఈ రిజర్వేషన్ల గురించి నేతల్లో కాస్త ఆందోళన కనిపిస్తున్నది. తమకు రిజర్వేషన్లు అనుకూలించకపోతే తమ భార్యలను బరిలో దించాలని ఇప్పటి నుంచే లోకల్ లీడర్లు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. దీని కోసం జిల్లా, రాష్ట్ర నేతలను ఇప్పటి నుంచే సంప్రదిస్తున్నట్లు సమాచారం. అయితే ఎలాగైన ఎన్నికల్లో పోటీ చేసి తీరాల్సిందేనన్న ఆలోచనతో ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే పార్టీలు మాత్రం ఆర్థికంగా బలమున్న వారికే టికెట్లు కేటాయించే అవకాశాలున్నట్లు చర్చ జరుగుతున్నది.

జెండా ఎగరేసేందుకు కాంగ్రెస్ ప్రయత్నాలు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ బల్దియాపై ఎలాగైనా జెండాఎగురవేయాలని భావిస్తున్నది. ఇందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు వేస్తున్నది. రిజర్వేషన్ అనుకూలిస్తే తన సహచరి మౌనికారెడ్డిని చైర్ పర్సన్ ను చేయాలని ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నట్లు జిల్లా రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతున్నది. ఇందుకోసం ఆయన ఇప్పటి నుంచే లాబీయింగ్ చేయడంతోపాటు వార్డు లీడర్ల మద్దతు కూడగడుతున్నట్లు తెలుస్తున్నది. ఇప్పటికే ఆయన పలువురు బీఆర్ఎస్ కౌన్సిలర్లను కాంగ్రెస్ లో చేర్పించారు. వచ్చే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున వార్డుల్లో బరిలో ఉండే క్యాండిడేట్లను కంది శ్రీనివాస్ రెడ్డే డిసైడ్ చేస్తారని ఆయన అనుచరులు ప్రచారం చేసుకుంటున్నారు. అయితే అవిశ్వాస తీర్మానం ద్వారా కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని పదవిని కాపాడడంలో కంది శ్రీనివాస్ రెడ్డి విఫలమయ్యారని, ఇలాంటి పరిస్థితుల్లో ఆయనకు మున్సిపల్ బాధ్యతలు అప్పగించడం అనుమానమేనని ఆయన వ్యతిరేకులు భావిస్తున్నారు. మరోవైపు కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి సైతం తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. మున్సిపల్ శివారు వార్డుల్లో గట్టి పట్టు ఉన్న ఆయన.. తన అనుచరులకు టికెట్లు

4 లో

Printed , Published , Edited and Owned by Rathod Raju , Printed at Jal Bhavani Printing Press (Individual EDITOR And owner of printing press ) , H.No. 2-42 , Village : Jamidi Mdi . Ichoda Dist . Adilabad . , State : Telangana , Pin code - 504 307 ( T.S. ) , RNI Reg.: TELTEL/2021/83468 EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : rhdaily.in@gmail.com .web : www.republichindustan.com

## ఢిల్లీ నుంచి రాజమండ్రి మధురపూడి ఎయిర్ పోర్టుకు చేరుకున్న ఇండిగో విమానం



ఆంధ్రప్రదేశ్ : రాజమండ్రిలోని మధురపూడి విమానాశ్రయం నుంచి ఢిల్లీకి ఎయిర్ బస్ సర్వీసులు గురువారం ప్రారంభమయ్యాయి. తొలుత ఢిల్లీ నుంచి రాజమండ్రి మధురపూడి ఎయిర్ పోర్టుకు ఇండిగో విమానం చేరుకుంది. అందులో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీలు పురందీశ్వరి, ఉదయ్ ప్రయాణించారు. రన్ వే పై ల్యాండ్ అయిన విమానానికి సిబ్బంది వాటర్ కెనాన్స్ తో స్వాగతం పలికారు.

మొదటి పేజి తరువాయి భాగం

## ఆదిలాబాద్ ఛైర్మన్ గిరిపై.. పట్టణ నేతల గురి!

ఇప్పించేందుకు ట్రై చేస్తున్నారు. డీసీసీ పీఠం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి.. మున్సిపల్ చైర్మన్ ఎంపికలోనూ కీలక పాత్ర పోషించడానికి సిద్ధమవుతున్నారు.

బీజేపీలో 'బల' ప్రదర్శనలు గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ సత్తా చాటగా, ఆదిలాబాద్ లో మాత్రం బీజేపీ జెండా ఎగురవేసింది. ఎమ్మెల్యే పాయల శంకర్ గెలుపులో ఆదిలాబాద్ పట్టణానికి చెందిన పలువురు నేతలు కీలకంగా వ్యవహరించారు. ఇప్పుడు వారంతా మున్సిపల్ పీఠంపై గురిపెట్టారని ఆదిలాబాద్ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ఇందులో మాజీ మున్సిపల్ చైర్మన్ లాలా రాధేశ్యాం తమ్ముడు లాలా మున్నా, కౌన్సిలర్ ఉష్కెం రఘుపతి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వకులాభరణం ఆదినాథ్ కుమారుడు వకులాభరణం వేదవ్యాస్, జ్యోతిరెడ్డి, సామాజిక కార్యకర్త ఆదిత్య ఖండేష్కర్ తదితరులు ఉన్నారు. రిజర్వేషన్ అనుకూలిస్తే ఈసారి ఎలాగైనా చైర్మన్ పీఠంపై కూర్చోవాలని ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు ఎమ్మెల్యే పాయల శంకర్ తన దగ్గరి బంధువును ఈ సారి చైర్మన్ ను చేస్తున్నారని ఆదిలాబాద్ రాజకీయ వర్గాల్లో ప్రచారం ఉంది. ఈ నేపథ్యంలో కొందరు నేతలు ఎమ్మెల్యేతో విభేదించైనా సరే.. రాష్ట్ర నేతల సహకారంతో చైర్మన్ పీఠాన్ని దక్కించుకోవాలని లాబీయింగ్ చేస్తున్నారు.

బీఆర్ఎస్ లో నో కాంపిటీషన్ ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డాక రెండు సార్లు జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటింది. మొదటి సారి మహిళా నేత రంగినేని మనీషా, రెండో సారి మాజీ మంత్రి జోగురామన్న కుమారుడు జోగు ప్రేమేందర్ మున్సిపల్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం మున్సిపల్ పీఠం బీఆర్ఎస్ వద్దే ఉన్నది. అయితే ఇప్పుడు చాలా మంది కౌన్సిలర్లు కాంగ్రెస్, బీజేపీలో చేరిపోయారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానికి తన పదవిని కోల్పోయారు. దీంతో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసేందుకు ఎక్కువ మంది అభ్యర్థులు ముందుకు రావడం లేదనే చర్చ జరుగుతున్నది. ఎలాగైనా మున్సిపల్ చైర్మన్ పీఠం దక్కే అవకాశం లేకపోవడంతో జిల్లా నాయకులు సైతం ఈ ఎన్నికలను లైట్ తీసుకుంటున్నట్లు ప్రచారం ఉన్నది.

మొదటి పేజి తరువాయి భాగం

పాలనను తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

ఢిల్లీ: మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్ నిర్ణయం తీసుకుంటుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో బిజీగా ఉన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలకు మల్లు భట్టి విక్రమార్క ఇవాళ(గురువారం) ఢిల్లీలో అల్పాహారం ఇచ్చారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఢిల్లీలో ఈరోజు రాహుల్ గాంధీని కలవలేదని అన్నారు. తెలంగాణలో ప్రజాపాలన పట్ల 50 శాతానికి పైగా ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. వందశాతం మంది ప్రభుత్వ పాలన పట్ల సంతోషంగా ఉంటారనుకోవడం లేదని చెప్పారు. ప్రజాస్వామ్యం అంటే ఎంతో కొంత వ్యతిరేకత ఉంటుందని చెప్పారు. హైడ్రాకు ధనిక, పేద అన్న తేడా లేదని స్పష్టం చేశారు. ఎవరు చెరువులను ఆక్రమించిన వారిపై హైడ్రా చర్యలు తీసుకుంటుందని తేల్చిచెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 25 ఎకరాల స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. రైతు భరోసాను సంక్రాంతి నుంచి అమలుచేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించామని అన్నారు. రైతులకు ఇచ్చే బోనస్‌లో రైతు భరోసా, రుణమాఫీ కన్నా ఎక్కువ లబ్ధి రైతులకు చేకూర్చుతుందని మల్లు భట్టి విక్రమార్క వివరించారు.

తెలంగాణ తల్లి గతంలో అధికారికంగా లేదని గుర్తుచేశారు. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరగాలన్న నిబంధన లేదని చెప్పారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అసెంబ్లీ రూల్స్ మార్చారని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చేసిన అప్పులకు 11 నెలల్లో రూ.64 వేల కోట్ల అసలు వడ్డీ కట్టామని తెలిపారు. రాష్టం ఏర్పడే నాటికి ఏడాదికి రూ.6400 కోట్లు ఉంటే ఇప్పుడు ఏడాదికే రూ.64 వేల కోట్లు కట్టాల్సి వచ్చిందనిమల్లు భట్టి విక్రమార్కతెలిపారు.

తమ ప్రభుత్వం పాలనపై దృష్టి పెట్టింది అందుకే ప్రచారంలో వెనుకబడ్డమని అన్నారు. పదేళ్ల తర్వాత హాస్టళ్లకు ఇచ్చే డైట్ చార్జీలు పెంచామని తెలిపారు. డిసెంబర్ 14 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హాస్టల్స్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తామని ప్రకటించారు. కేసీఆర్ పాలన కంటే మెరుగైన పాలన తమ ప్రభుత్వంలో అందిస్తున్నామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు..

# నేటి రాశి ఫలాలు 13-12-2024

### మేష రాశి (Aries):



ఈ రోజు మీకు అనుకూలంగా ఉంటుంది. వాహనాలు, ఇళ్ళు కొనుగోలు చేస్తారు. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. సమస్యల నుంచి బయటపడతారు. వ్యాపారాలలో పురోగతి సాధిస్తారు. ఉద్యోగస్తులకు కొత్త పదవులు దక్కుతాయి.

### వృషభ రాశి (Taurus):



బంధువుల నుంచి అందే ఆహ్వానాలు ఆనందాన్నిస్తాయి. విద్యార్థులు అనుకున్న లక్ష్యాలు సాధిస్తారు. ఉద్యోగులకు పదోన్నతులు దక్కవచ్చు. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు.

### మిథున రాశి (Gemini):



వ్యాపారాలు పుంజుకుంటాయి. కళాకారులకు అవార్డులు దక్కవచ్చు. దూరప్రయాణాలు చేస్తారు. ఉద్యోగాలలో గుర్తింపు పొందుతారు. ఇంటి నిర్మాణ ప్రయత్నాలు సానుకూలమవుతాయి.

### కర్కాటక రాశి (Cancer):



బంధువులతో విభేదాలు తొలగుతాయి. వాహనాలు, ఆభరణాలు కొంటారు. వ్యాపార విస్తరణలో ముందడుగు వేస్తారు. విద్యార్థులకు అరుదైన అవకాశాలు దక్కుతాయి.

### సింహ రాశి (Leo):



దూరప్రాంతాల నుంచి శుభవార్తలు వింటారు. రావలసిన సొమ్ము అందుతుంది. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. ఆరోగ్యం అనుకూలించును.

### కన్య రాశి (Virgo):



మీ ఎనర్జీ స్థాయి ఎక్కువగా ఉంటుంది. దానిని మీరు మీ పనులు పూర్తి చేసుకోవడం లో వినియోగిస్తారు. కొత్త పథకాలను ప్రారంభిస్తారు.

### తుల రాశి (Libra):



చిన్నవిషయాలు మనసులో చీకాకు పరచనివ్వకండి. క్రొత్త పథకాలను, వెంచర్లను ప్రారంభిస్తారు. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి.

### ధనుస్సు రాశి (Sagittarius):



ఆరోగ్యరీత్యా కొంచెం డల్ గా ఉంటుంది. కనుక మీరు తింటున్న ఆహారం పట్ల శ్రద్ధ వహించండి. వ్యాపారాలలో పురోగతి సాధిస్తారు.

### వృశ్చిక రాశి (Scorpio):



చక్కని ఆహారాన్ని ఉప్పు పాడుచేసినట్లు, కొంత విచారం, అసంతోషం అవసరం. అప్పుడే, మీరు మీ లక్ష్యాలను చేరుకుంటారు.

### మకర రాశి (Capricorn):



మీరు ఖాళీ సమయం యొక్క అనుభూతిని పొందబోతున్నారు. ఈరోజు ఇంటిపెద్దవారి నుండి డబ్బు అందుతుంది.

### కుంభ రాశి (Aquarius):



సృజనాత్మక అలవాట్లు మీకు విశ్రాంతినిస్తాయి. కొంచెం అదనంగా డబ్బు సంపాదిస్తారు. కుటుంబంలో శుభకార్యాలు జరుగుతాయి.

### మీన రాశి (Pisces):



మీ తిండిని నియంత్రించండి. బలంగా ఉండడానికి వ్యాయామం చెయ్యండి. బిజినెస్ అప్పులు తీర్చుకుంటారు.

Printed , Published , Edited and Owned by Rathod Raju , Printed at Jal Bhavani Printing Press (Individual EDITOR And owner of printing press ) , H.No. 2-42 , Village : Jamidi Mdi . Ichoda Dist . Adilabad . , State : Telangana , Pin code - 504 307 ( T.S. ) , RNI Reg.: TELTEL/2021/83468 EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : rhdaily.in@gmail.com .web : www.republichindustan.com